# అల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ రాష్ట్ర కార్యదర్శిగా రమేష్

**కీసర,డిసెంబర్ 6( నేటి ప్రస్థానం) :** బడుగు బలహీన వర్గాలతో పాటు మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేయడానికి స్వచ్ఛత సంస్థలు ముందుకు రావాలని అల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనారిటసంక్షేమ సంఘల రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ్ భాస్కర్ పిలుపు నిచ్చారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపించే తూర్పు రమేష్ సేవా భావాన్ని గుర్తించి శుక్రవారం ఆల్ ఇండియా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా తూర్పు రమేష్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని తూర్పు రమేష్ కు అందజేశారు. అనంతరం రాష్ట్ర నూతన కార్యదర్శి తూర్పు రమేష్ మాట్లాడుతూ.. నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ పదవికి న్యాయం చేస్తానని,ఈ పదవి రావడానికి సహకరించిన సంక్షేమ సంఘ సభ్యులకు, అధ్యక్షుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నీతి నిజాయతీగా పని చేస్తానని హామీ ఇచ్చారు.

